

2 లో..

## ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

శుక్రవారం 15 మే 2026 పేజీలు : 14



## ధాన్యం కొనుగోలును వేగవంతం చేసి రైతులు ఇబ్బందులు పడకుండా ప్రతి ఒక్కరు సహకరించాలి

ధాన్యం కొనుగోలును వేగవంతం చేసి రైతులు ఇబ్బందులు పడకుండా ప్రతి ఒక్కరు సహకరించాలని రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కోరారు. గురువారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదీత్య భవన్లో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా ధాన్యం సేకరణ సమీక్షలో ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు నల్గొండ జిల్లా వ్యాప్తంగా 67% దాన్యం సేకరణ పూర్తయినట్లు తెలిపారు.

4

## విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటం



**హాలియా,మే14(ప్రజా జ్యోతి)**

కేంద్ర బీజేపీ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నదని నీట్ పరీక్ష పత్రం లీక్ కావడం ప్రభుత్వానికి సిగ్గుచేటు అని యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి అన్నారు.గురువారం హాలియా పట్టణ ప్రధాన సెంటర్ లో నీట్ పరీక్ష రద్దుకు వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు.అనంతరం ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు.యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్లాడుతూ పేపర్ లీకేజీలతో విద్యార్థుల భవిష్యత్తును మోదీ ప్రభుత్వం కాలరాస్తుందని మండిపడ్డారు. కష్టపడి చదివిన విద్యార్థులకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

# మాది రైతు పక్షపాతి ప్రభుత్వం

**రబీలో రైతులు పండించిన చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొంటాం**

**ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొన్నాం**

**4600 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో వేశాం**

**రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వెల్లడి**



**నల్గొండ మే 14(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

దేశంలో వరి పండించడంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. గురువారం నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి ఆయన నల్గొండ జిల్లా, కనగల్ మండలం చెట్ల చెన్నారం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్న అనంతరం అక్కడే రైతులతో ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గడచిన రెండున్నర సంవత్సరాలలో అత్యధికంగా వరి పండించిన కొనుగోలు చేసిన రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు....మిగతా 2లో

## ఇంటింటికి వచ్చే ఎన్యుమరేటర్లకు పూర్తి వివరాలను అందించి సహకరించాలి

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**



2



## రబీ ధాన్యం సేకరణ వేగవంతం చేయాలి

10

# ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

**ఆలేరు మే 14 (ప్రజా జ్యోతి)**

ప్రభుత్వ పాడి రైతుల పెండింగ్ బిల్లుల చెల్లించడంపై హర్షం వ్యక్తం చేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంతపురి గ్రామంలో సర్పంచ్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్రీ ఎల్లయ్య, కొరటూరి బిక్షపతి, పేరపు స్వామి, సంతోష్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కొరుటూరి సతీష్ ,రవి, వీరాచారి ,లింగం తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి వచ్చే ఎన్యుమరేటర్లకు పూర్తి వివరాలను అందించి సహకరించాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్గొండ మే 14(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

జనగణన లో భాగంగా ఇంటింటికి వచ్చే ఎన్యుమరేటర్లకు పూర్తి వివరాలను అందించి సహకరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు. 2027- జనగణనలో భాగంగా ఈ నెల 11 నుండి ప్రారంభమైన గృహ గణన సందర్భంగా గురువారం ఎన్యుమరేటర్లు జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయానికి రాగా జిల్లా కలెక్టర్ తన పూర్తి వివరాలను ఎన్యుమరేటర్లకు అందజేశారు. జనగణనలో భాగంగా ముందుగా స్వీయ గణన పూర్తయిందని, ఈ నెల 11 నుండి గృహ గణన బ్లాక్ లిస్టింగ్ ప్రారంభం అయిందని, కాగా గురువారం తన క్యాంపు కార్యాలయానికి ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు రాగా, 33 ప్రశ్నలకు సంబంధించిన వివరాలన్నింటిని సమర్పించినట్లు ఆయన తెలిపారు. జన గణనలో భాగంగా ఎన్యుమరే టర్లు ప్రతి ఇంటికి వచ్చి వివరాలను సేకరిస్తారని, అందువలన జిల్లాలోని పౌరులందరూ 33 ప్రశ్నలకు సంబంధించిన పూర్తి వివరాలను అందించి జనగణన త్వరితగతిన



పూర్తయ్యేందుకు సహకారం అందించాలని కోరారు. జనగణన దేశ అభివృద్ధికి ఉపయోగపడుతుందని, వివిధ రకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కూడా ఇది ఉపయోగపడుతుందని తెలిపారు. కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర ఉన్నారు.



# మాది రైతు పక్షపాతి ప్రభుత్వం



## రబీలో రైతులు పండించిన చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొంటాం

## ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొన్నాం

## 4600 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో వేశాం

## రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వెల్లడి

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి రైతుకు మద్దతు ధర వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం 22 వేల కోట్ల రూపాయలను చెల్లించి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ రబీలో 65 లక్షల ఎకరాలలో 140 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండిందని తెలిపారు. అందులో 80 నుండి 90 లక్షలు మెట్రిక్ టన్నులు ప్రభుత్వం కొనుగోలు చేయనుందని, ధాన్యం కొనుగోలుకై 18.67 కోట్ల గన్ని బ్యాగులను పిపిసి సెంటర్లకు పంపించినట్లు మంత్రి వెల్లడించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని, ప్రతి సెంటర్తో పాటు, మండల, నియోజకవర్గ స్థాయిలో అధికారులను నియమించామని, ధాన్యం కొనుగోలుకు అన్ని రకాల వాహనాలను వినియోగించుకునేలా జిల్లా కలెక్టర్లకు విస్తృత అధికారాలు కల్పించామని, రాష్ట్రవ్యాప్తంగా రబీ ధాన్యం కొనుగోలుకు 8575 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఇప్పటివరకు 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నామని, 4600 కోట్ల రూపాయలు రైతుల అకౌంట్లలో జమ చేయడం జరిగిందని,
రానున్న రెండు, మూడు రోజుల్లో మరో 9 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లులకు పంపించడం జరుగుతుందని, అలాగే 3000 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయనున్నామని చెప్పారు. మూడు లక్షల 84,000 మంది రైతుల ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేసినట్లు మంత్రి వెల్లడించారు. నల్గొండ జిల్లాకు సంబంధించి ఐదు లక్షల 46000 ఎకరాల్లో 14 లక్షల 65 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం పండిందని, ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నల్గొండ జిల్లాలో 7 లక్షల 24 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, నల్గొండ జిల్లాలోనే 456 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, కోటి 22 లక్షల గన్ని బ్యాగులు ఇచ్చామని, 53,611 మంది రైతులకు మద్దతు ధర చెల్లించి 692 కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని, రెండు, మూడు రోజుల్లో మరో 400 కోట్లు రైతుల ఖాతాలలో ట్రాన్స్ఫర్ చేయనున్నట్లు వెల్లడించారు. జిల్లాలో 1000 వాహనాలను రబీ ధాన్యంకై ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు పండించిన ధాన్యాన్ని ఎంఎస్పీ చెల్లించి కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని, ధాన్యం సేకరణలో పశ్చిమబెంగాల్ కూలీలను వినియోగిస్తున్నందున అక్కడ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా హమాలీల సమస్య ఉత్పన్నమైందని, తరుగు, తాలు విషయంలో మిల్లర్లు ,ట్రేడర్లు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా 1800 మిల్లులు ఎంఎస్పి ఆపరేషన్ లో పాల్గొంటున్నాయని, 12 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన ఇంటర్మీడియట్ గోదాం సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి వెల్లడించారు. రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రబీలో రైతులు
పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొంటుందని, అంతేకాక నిర్దేశించిన సమయంలో రైతుల ఖాతాలలో ధాన్యం డబ్బులు జమ చేయడం జరుగుతుందని, ట్రాన్స్పోర్ట్, హమాలి సమస్యలను అధిగమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని, ఈసారి పెద్ద ఎత్తున పంట వచ్చిందని, రైతులకు కష్టం కలగకుండా రైతుల చెంతకే వచ్చి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొంటున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ గతంలో కంటే ఈ రబీలో నల్గొండ జిల్లాలో అత్యధిక ధాన్యం పండిందని, గతం తో పోలిస్తే 30000 మెట్రిక్ టన్నుల ధాన్యం అధికంగా పండినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలులో ఏర్పడిన హమాలి, ట్రాన్స్పోర్ట్ సమస్యను పరిష్కరించడం జరిగిందని, బుధవారం ఒక్కరోజే నల్గొండ జిల్లాలో 19000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, రానున్న పది రోజుల్లో



ధాన్యం కొనుగోలు పూర్తి చేస్తామని తెలిపారు. ఏ ఎంఆర్పి కాలువల లైనింగ్ కోసం 450 కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరుగుతున్నదని, ఎస్ఎల్ బి సి సొరంగం పూర్తయితే జిల్లాలో మరింత దాన్యం దిగుబడులు పెరుగుతాయి అన్నారు. లారీలు అవసరం ఉంటే మరిన్ని వినియోగించాలని, ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. ప్రాధాన్యత క్రమంలో లారీలు అవసరం ఉన్న కొనుగోలు కేంద్రాలకు ముందుగా పంపించాలని చెప్పారు. రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు సాఫీగా నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎస్ పి శరత్చంద్ర పవర్, రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, డి సి ఓ పత్యా నాయక్, పౌరరఫరాల జిల్లా మేనేజర్ రామ్ పతి నాయక్, డిఎస్ఓ వెంకటేశం, మార్కెటింగ్ శాఖ ఏడి ఛాయాదేవి, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు మంత్రుల వెంట ఉన్నారు.



# ఘనంగా జర్నలిస్టుల సభ్యత్వ నమోదు

**జర్నలిస్టుల హక్కుల పరిరక్షణే మా బాధ్యత**

**ఐక్యంగా ఉందాం సమస్యలు పరిష్కరించుకుందాం**

**జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పిలుపు**

**నాగార్జునసాగర్,మే 14 ప్రజాజ్యోతి**

జర్నలిస్టుల సంక్షేమం,వారి హక్కుల పరిరక్షణే ధ్యేయంగా టీయూడబ్ల్యూజే (ఐజేయు) పనిచేస్తుందని జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన



కార్యదర్శి దాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు, గురువారం నాగార్జునసాగర్ పట్టణంలోని విజయ విహార్ పర్యాటక సంస్థ అతిధి గృహంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఏర్పాటు చేశారు,ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ పట్టణంలో వివిధ పత్రిక మీడియా రంగంలో పనిచేస్తున్న పలువురు జర్నలిస్టులు సభ్యత్వాన్ని తీసుకున్నారు,అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విలేకరులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావాలంటే అందరూ సభ్యత్వాలు పొంది ఉండాలని శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు, విలేకరులు క్షేత్రస్థాయిలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ వార్తలు సేకరించే వారికి భరోసా కల్పించడమే మా యూనియన్ లక్ష్యం.ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు, వంటి సౌకర్యాలు అందేలా మేము నిరంతరం కృషి చేస్తాం.వృత్తిపట్ల నిబద్ధతతో పనిచేసే ప్రతి జర్నలిస్టుకు యూనియన్ సభ్యత్వం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు.అలాగే వృత్తిపరమైన బాధ్యతలను నిర్వహిస్తూనే,సమాజ హితం కోసం పనిచేయాలని ఆయన కోరారు, జర్నలిస్టుల మధ్య ఐక్యత ఉంటేనే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోగలమని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పాకాల నరసింహా,చెరుకుపల్లి రాజు,గోరంట్ల శివరాం ప్రసాద్,సంఘ నాయకులు స్థానిక విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని ప్రతిభకు ఉపాధ్యాయుడి ప్రోత్సాహం

**టాపర్ మహేశ్వరికి రూ.5 వేల ఆర్థిక సహాయం**

**ప్రకటించిన జీవశాస్త్ర ఉపాధ్యాయుడు**

**ఆలేరు మే14 (ప్రజా జ్యోతి):**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలంలో అమ్మనబోలు లో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇటీవల జరిగిన పదవ తరగతి ఫలితాలలో 559 మార్కులతో మండల స్థాయి రెండవ స్థానం, పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన వల్లల మహేశ్వరికి రూ.5 వేల ఆర్థిక ప్రోత్సాహకాన్ని ప్రకటించారు.గొప్ప మనసు చాటుకున్న జీవశాస్త్ర ఉపాధ్యాయుడు వడ్డేపల్లి సుదర్శన్ విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ ఆదర్శంగా నిలిచారు. ప్రధానోపాధ్యాయులు శ్రీమతి శైలజ రాణి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమయ్య, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామ పెద్దలు కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా విద్యార్థుల భవిష్యత్ అభివృద్ధికి ఉపాధ్యాయులు అందిస్తున్న ప్రోత్సాహం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు. జీవశాస్త్ర ఉపాధ్యాయుడు వడ్డేపల్లి సుదర్శన్ చేసిన ఆర్థిక సహాయంపై గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తూ ధన్యవాదాలు తెలిపారు.



# బైకు ను ఢీ కొట్టిన డిసిఎం... తల్లీ, కుమారుడు మృతి

**మిర్యాలగూడ, మే 14,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ మండలం కిష్టాపురం శివారులో బుధవారం అర్ధరాత్రి - నార్కట్ పల్లి హైవేపై జరిగిన రోడ్డు ప్రమాదంలో బైకును డీసీఎం ఢీ కొట్టడం తో తల్లీ, కుమారుడు మృతి చెందిన సంఘటన జరిగింది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల మేరకు దామరచర్ల మండలం నునావత్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని సాత్ తండాకుచెందిన మాలోతు సుజాత(40),కుమారుడు చంటి (22) తో కలిసి







మిర్యాలగూడ ఆస్పత్రిలో కంటి చికిత్స కోసం వైద్యం చేయించుకొని తిరిగి బైక్ పై ఇంటికి వెళుతుండగా, కిష్టాపురం శివారులో మిర్యాలగూడ నుండి గుంటూరు వైపు వెళ్తున్న డీసీఎం వేగంగా బైకును బలంగా ఢీ కొట్టి, వారిపై నుండి దూసుకు వెళ్లటంతో తీవ్ర గాయాలతో సుజాత అక్కడికక్కడే మృతి చెందగా, కొన ఊపిరితో ఉన్న చంటిని చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ చంటి మృతి చెందాడు. మృతురాలు సుజాత గృహిణి కాగా వారి ఏకైక కుమారుడు చంటి హన్మకొండలో బీఎస్సీ నర్సింగ్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. సెలవుల కోసం ఇంటికి వచ్చిన చంటి అనుకోని ప్రమాదంలో మృతి చెందడంతో తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతురాలి భర్త మాలోతు రామారావు సంఘటనపై రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై లక్ష్మయ్య తెలిపారు. కాగా చేతికి అందివచ్చిన ఒక్కగానొక్క కుమారుడు, భార్య అనుకోని రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో రామారావు రోదిస్తున్న తీరు అందరిని కలచివేసింది.

# పాలకవీడు మండలంలోప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ప్రారంభం

**పాలకవీడు, మే 14(ప్రజా జ్యోతి ):**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 14 వ తారీకు నుంచి 19 వరకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి కాటయ్య ఇంజమూరి తెలిపారు. గురువారం రోజు పాలకవీడు మండల కేంద్రంలో బడిబాట కార్యక్రమాన్ని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ప్రారంభించి గ్రామంలో ఇంటింటికి తిరగడం జరిగింది.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని ఇటీవల జరిగిన ఎస్ ఎస్ సి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేట్ విద్యార్థులకు దీటుగా సత్తాని విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు కోట్లాది రూపాయల నిధులను ఖర్చు చేస్తూ సౌకర్యాలను మెరుగుపరుస్తుందని తెలియపరిచారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు అన్ని పోటీ పరీక్షల్లో తమ సత్తా చాటుతున్నారని ఆయన పేర్కొన్నారు.ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, ఉచిత యూనిఫాం, పౌష్టికాహారంతో కూడినమధ్యాహ్న భోజనం అందిస్తున్నారని, ఈ విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు కావలసిన అనేక వస్తువులను సమకూర్చడమే కాకుండా పౌష్టికాహారాన్ని మెరుగుపరుస్తూ ప్రభుత్వం విద్యా వ్యవస్థను ముందుకు తీసుకెళ్తుందని తెలియపరిచారు. పాఠశాలల్లో సౌకర్యాలను మెరుగుపరచడం పాటు డిజిటల్ బోధనను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలియపరిచారు.ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ సహాయంతో ఉన్నత పాఠశాలల్లో బోధన అత్యున్నతంగా జరుగుతుందని తెలియపరిచారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సమాజంలో ఉన్న పెద్దలు, ప్రముఖులు, యువకులు, రాజకీయ నాయకులు, తల్లిదండ్రులుఅందరూ తమ యొక్క సహాయ సహకారాలను అందించాలని పేర్కొన్నారు. నాణ్యమైన విద్య అందించడంలో ప్రభుత్వ పాఠశాలలకు ధీటుగాల ఏమాత్రం తీసిపోకుండా పనిచేస్తున్నాయని తెలియపరిచారు. అత్యున్నతరహతలతో శిక్షణ పొందిన సుశిక్షితులైన ఉపాధ్యాయుల నేతృత్వంలో ప్రభుత్వ పాఠశాల నడుస్తున్నాయని వీటిని ఆదరించి బలోపేతం చేయాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ఉపేంద్ర, శ్రీనివాసరెడ్డి, స్వప్న, రహమతున్నీసా, నరేష్ పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలును వేగవంతం చేసి రైతులు ఇబ్బందులు పడకుండా ప్రతి ఒక్కరు సహకరించాలి

## రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**నల్గొండ మే 14(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

ధాన్యం కొనుగోలును వేగవంతం చేసి రైతులు ఇబ్బందులు పడకుండా ప్రతి ఒక్కరు సహకరించాలని రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కోరారు. గురువారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదిత్య భవన్లో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా ధాన్యం సేకరణ సమీక్షలో ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు నల్గొండ జిల్లా వ్యాప్తంగా 67% దాన్యం సేకరణ పూర్తయినట్లు తెలిపారు. ఈ రబీలో దాన్యం ఎక్కువగా పండిన దృష్ట్యా అంతే కాక ధాన్యం ఒకేసారి మార్కెట్ కు రావడం వల్ల లారీలు, హమాలీ తదితర సమస్యలు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. అంతేకాక యాసంగి సీజన్లో గాలి దుమారం ఎక్కువగా ఉంటుందని, దానివల్ల రైతులు ఇబ్బంది పడేందుకు అవకాశం ఉందని అన్నారు. గత సీజన్లో కొన్న దాన్యం గోదాములలో ఉండటం వల్ల ప్రస్తుత ధాన్యాన్ని నిలువ ఉంచుకునేందుకు స్థల భావం వల్ల మిల్లర్లకు ఇబ్బందిగా ఉందని, అయినప్పటికీ ఎన్ని ఇబ్బందులు వచ్చినా మిల్లర్లు కూడా రైతులను కాపాడాల్సిన అవసరం ఉందని, ఈ విషయంలో పూర్తిగా ప్రభుత్వానికి



సహకరించాలని, మిల్లుల వద్ద ధాన్యాన్ని దించుకోవడం వేగవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మిల్లింగ్ చార్జీలను విడుదల చేసిందని, అంతేకాక మిల్లర్ల సమస్యలను కూడా పరిష్కరించుకునేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ రబీ ధాన్యం కొనుగోలను వేగవంతం చేసే ఉద్దేశంతో ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 22 వేల కోట్ల రూపాయలను వెచ్చించి యాసంగి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నదని చెప్పారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో తెలంగాణలో అత్యధిక వరి ధాన్యం పండించడం రికార్డు అని తెలిపారు. దేశంలో తెలంగాణ వరి ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉందన్నారు. 65 లక్షల ఎకరాలలో వరి విస్తీర్ణం ఉండగా, 140 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం యాసంగిలో దిగుబడి వచ్చినట్లు తెలిపారు. దాన్యం సేకరణలో రాష్ట్ర వ్యాప్తంగా 1800 మిల్లులు పాల్గొంటున్నాయని, 8575 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, 32 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేసి 4800 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేశామని, రాష్ట్రంలో 11500 వాహనాలు ధాన్యం కొనుగోలుకు వినియోగిస్తున్నామని చెప్పారు. ధాన్యం సేకరణను వేగవంతం చేయాలని లారీలు హమాలీల సమస్యను పరిష్కరించేందుకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో ఉన్న అన్ని రకాల లారీలు, డీసీఎంలు వాహనాలను ఇతర పనులకు వినియోగించకుండా కేవలం ధాన్యానికి వినియోగించి పది రోజుల్లో ధాన్యం ప్రక్రియ మొత్తం పూర్తిచేసేలా చూడాలన్నారు. అలాగే హమాలీల సమస్యను కూడా అధిగమించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, స్థానికంగా కూలీలు దొరికినట్లయితే వారిని కూడా హమాలీలుగా వినియోగించుకోవాలని చెప్పారు. తెలంగాణలో రైతు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొంటుందని, అందువల్ల ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. తడిచిన ధాన్యాన్ని అధికారులు కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు పంపించాల్సిందిగా ఆయన ఆదేశాలు జారీ చేశారు. ట్రాన్స్పోర్ట్ లారీలు ఎవరైనా ధాన్యం అన్లోడింగ్, షిఫ్టింగ్ విషయంలో ఇబ్బంది పెడితే బ్లాక్ లిస్ట్ లో ఉంచాలన్నారు. అన్ని రకాల లారీలు, వాహనాలను 10 రోజులు ధాన్యం రవాణాకు వినియోగిస్తే త్వరగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు పంపించవచ్చని ఆయన అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, షెడ్యూల్ తెగల సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఒక సమయాన్ని నిర్దేశించుకుని ధాన్యం సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని, ధాన్యం సేకరణలో సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని, ట్రాన్స్పోర్టు వాహనాల సమస్యను పరిష్కరించేందుకు లారీ ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ నుండి సహకారం తీసుకోవాలని, ఈ రబీలో పెద్ద ఎత్తున ధాన్యం పండినందున అధికంగా ఇబ్బందులు ఉన్న



దృష్ట్యా కొనుగోలులో జాప్యం జరిగినట్లు తెలిపారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యం మొత్తాన్ని ప్రభుత్వమే కొంటున్నదని తెలిపారు. ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందిస్తూ ఇటు రైతులకు, అటు ప్రజలకు ఉపయోగపడుతున్నదని, రాష్ట్ర ప్రభుత్వం 22 వేల కోట్ల రూపాయలను అప్పుగా తెచ్చి దాన్యం సేకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ధాన్యం సేకరణ త్వర త్వరగా పూర్తి అయ్యేందుకు ప్రతి మిల్లుకు ఒక అధికారిని కేటాయించాలని, ఈ నెల 25 లోగా ధాన్యం సేకరణ అన్ని కొనుగోలు కేంద్రాలలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అన్నం పెట్టే రైతన్నకు అదనంగా రెండు గంటలైనా పనిచేయాలని అధికారులతో కోరారు. నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ లు ఆయా జిల్లాల వారీగా ధాన్యం సేకరణ వివరాలను సమావేశానికి తెలియజేశారు. ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి, ఎమ్మెల్సీలు నెల్లికంటి సత్యం, కోటిరెడ్డి, శంకర్ నాయక్,డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, నల్గొండ నగర కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి, రైతు కమిషన్ సభ్యులు, మూడు జిల్లాల ఎస్ పి లు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, మున్సిపల్ చైర్మన్లు, తదితరులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.



# దేశవ్యాప్త గ్రామీణ సమ్మెను జయప్రదం చేయాలి



**ఆలేరు మే 14 (ప్రజా జ్యోతి)**

విబిజిఆర్ఎస్ఏఎంజి పథకాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ గురువారం నిర్వహిస్తున్న దేశవ్యాప్త గ్రామీణ సమ్మెను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ పిలుపునిచ్చారు. గురువారం ఉపాధి కూలీలతో సమావేశమై అయన మాట్లాడుతూగ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే విధంగా కేంద్ర ప్రభుత్వం కొత్త విధానాలను తీసుకొస్తోందని ఆరోపించారు. గ్రామీణ పేదల జీవనోపాధిని కాపాడేందుకు ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, సంవత్సరానికి 200 రోజుల పని కల్పించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా రోజుకూలిని రూ.800లకు పెంచాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.ఈ కార్యక్రమంలో కూలీలు గంధ మల్ల ఆదాం కవిత తాంద్ర సుధాకర్ తాంద్ర మమత బాకీ మన్మాత గంధమల్ల మహేశ్వరి,గంధమల్ల లక్ష్మి,మౌనిక,కాంద్ర పద్మ, లావణ్య,చొప్పరి స్వప్న,ఆలకుంట నరసింహ,ఎల్లమ్మ పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# చెట్టుకు ఉరి వేసుకొని వ్యక్తి మృతి

**తుంగతుర్తి, మే 14,(ప్రజా జ్యోతి):**

భార్యతో గొడవపడి భర్త చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందిన ఘటన మండల పరిధిలోని బాపన్ బావి తండా ఎక్స్ రోడ్డు వద్ద గల నల్లగుట్ట వద్ద గురువారం చోటుచేసుకుంది. ఎస్సై క్రాంతికుమార్ తెలిపిన వివరాల ప్రకారం... జనగాం జిల్లా కొడకండ్ల మండలం నీలిబండ తండా గ్రామపంచాయతీ ఆవాస గ్రామం వస్త్రం తండాకి చెందిన భూక్య పంతులు (48) తన కుటుంబంతో మానాపురం గ్రామంలో వివాహ కార్యక్రమానికి వెళ్లి అక్కడ తన భార్యతో గొడవపడి మద్యం మత్తుతో తిరిగి వస్తూ మార్గమధ్యంలో బాపన్ బావి తండా ఎక్స్ రోడ్డు వద్ద ఒక చెట్టుకు తాను వేసుకున్న లుంగీతో ఉరివేసుకొని మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి కుమారుడు భూక్య వెంకన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.



# తల్లిదండ్రుల సమక్షంలో ప్రతిభా విద్యార్థుల ఘన సన్మానం

**ముత్తిరెడ్డిగూడెం జెడ్పిహెచ్ఎస్ లో తల్లిదండ్రు ఉపాధ్యాయుల సమావేశం విజయవంతం**

**ఆలేరు, మే14(ప్రజా జ్యోతి):**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలంలోని ముత్తిరెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా నాల్గవ రోజు "తల్లిదండ్రుల–ఉపాధ్యాయుల సమావేశం" గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు హాజరయ్యారు.

ఈ సందర్భంగా మార్చి–2026లో నిర్వహించిన పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. గ్రామ పెద్ద, పాఠశాల శ్రేయోభిలాషి శ్రీ చాడ శశిధర్ రెడ్డి కుమారుడు, చీ=× శ్రీ చాడ సాయి కిరణ్ ఆధ్వర్యంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 990/1000 మార్కులు సాధించిన కుమారి మంచాల దీక్షితకు రూ. 5,000, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 459/470 మార్కులు సాధించిన విద్యార్థి అన్నెబోయిన జయగణేష్‌కు రూ. 2,500, పదవ తరగతిలో 538/600 మార్కులు సాధించిన విద్యార్థిని దుంప సంధ్యకు రూ. 2,500 నగదు ప్రోత్సాహక బహుమతులు అందించారు.

కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీ బుడిగె బాలరాజు మాట్లాడుతూ, బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులతో కలిసి తాను కూడా పాల్గొంటానని తెలిపారు. అలాగే కాటేపల్లి, కొండాపూర్, నాంచారిపేట గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులకు ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు ఆటో సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తానని సభాముఖంగా ప్రకటించారు.

సర్పంచ్ చేసిన ఈ ప్రకటనపై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముత్తిరెడ్డిగూడెం, ఎంపీపీస్ ముత్తిరెడ్డిగూడెం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ



సర్పంచ్ శ్రీ బుడిగె బాలరాజు, గ్రామ పెద్ద మరియు పాఠశాల శ్రేయోభిలాషి శ్రీ చాడ శశిధర్ రెడ్డి, మంచాల సత్యనారాయణ, అన్నెబోయిన నాగయ్య, గంధమల్ల పాండు, సొప్పరి నర్సింహా, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ కళాశాలలో విద్యను అభ్యసించాలి

**ఆలేరు మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి**

**ఆలేరు మే 14 ప్రజా జ్యోతి**

ప్రైవేటు కళాశాలలో డబ్బులు ఖర్చు చేసి విద్యార్థులను చదివించొద్దని ప్రభుత్వ కళాశాలలోనే విద్యను అభ్యసించాలని అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆలేరు మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన 99 రోజుల పట్టణ ప్రగతి ప్రణాళిక లో భాగంగా సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంతోపాటు గ్రామాలలో ప్రతి ఒక కౌన్సిలర్ ప్రతి ఒక్క సర్పంచ్ విద్యార్థులకు అవగాహన కల్పించి ప్రభుత్వ కళాశాలలో చేర్పించేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ కళాశాలలో అనేక సౌకర్యాలు ఉన్నాయన్నారు. గ్రామంలో ఉండే సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల పిల్లలు ప్రభుత్వ కళాశాలలో చదువుకోవాలన్నారు. గ్రామాలలో ఉండే ఆ పిల్లలు చదివినట్లయితే ప్రతి ఒక్కరి పిల్లలు ప్రైవేటు పాఠశాలలకు వెళ్ళరని సూచనలు ఇచ్చారు. అందుకే ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ఉండి ప్రతి గ్రామం నుండి పట్టణం నుండి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదివే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాజారామ్, గ్రామ సర్పంచులు జనగాం సుధారాణి శ్రీపాల్ రెడ్డి, మొగులగానీ నరసయ్య,







దుపటి లక్ష్మీ వెంకటేశు, రేణుక, యాకమ్మ, కుమారస్వామి, ఉప సర్పంచ్ లు గాజుల దశరథ, మద్దెల నరేష్, విజేందర్ రెడ్డి, కౌన్సిలర్లు మరియమ్మ మార్క్, శివ, సంపత్, సరిత ,సంపత్, కళాశాల బృందం తదితరులు పాల్గొన్నారు

# సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి

చింతలపాలెం, మే 14 (ప్రజా జ్యోతి) : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ పాలకమండళ్లను నియమించడాన్ని తెలంగాణ రైతు సంఘం ( ఏఐకేఎస్ ) వ్యతిరేకించింది. ఈ సందర్భంగా గురువారం చింతలపాలెం మండల కేంద్రంలో రైతు సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ రామకృష్ణ రెడ్డి కు వినతిపత్రం అందజేశారు. అనంతరం రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని 908 సహకార సంఘాలకు రాజకీయ నియామకాలు చేయడం, అధికార పార్టీ నాయకులకు డైరెక్టర్లుగా నామినేట్ చేయడం కోసం పేర్లను సేకరించడం రాజ్యాంగ విరుద్ధమని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 243జెడ్ హెచ్ ప్రకారం సహకార సంఘాలకు తప్పనిసరిగా



ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ సహకార సంఘాల్లో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించి రైతులకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చింత్రియాల రవి, షేక్ భాష, సిహెచ్ నాగేశ్వరరావు, సైదులు, షేక్ మైబు, గంధం మంగయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డర కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన గుంజ రేణుక నారాయణ కు శుభాకాంక్షలు.

**రామన్నపేట మే 14 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు దండ్ల సమ్మయ్య మాట్లాడుతూ వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన గుంజ రేణుక నారాయణ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ వడ్డెర కులానికి గత కొన్ని సంవత్సరాలుగా సేవ చేయుచు ఎస్టీ సాధన కోసం పోరాటం చేస్తున్న గుంజ రేణుక నారాయణ కార్పొరేషన్ చైర్మన్ ఇచ్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు ప్రభుత్వ వేముల వీరేశం, రాష్ట్ర అధ్యక్షులు మంజుల రమేష్ కృతజ్ఞతలు. తెలియజేశారు .ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లపు దుర్గయ్య, పట్టణ అధ్యక్షులు పల్లపు రవి ,దండ రాములు, గొలుసుల ప్రసాద్, శివరాత్రి సమ్మయ్య, శివరాత్రి యాదగిరి ,పల్లపు అంజయ్య ,శివరాత్రికి కిష్టయ్య, పాల్గొన్నారు



# దామరచర్ల మత్స్య సహకార సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నూకల అంజయ్య ముదిరాజ్

**దామరచర్ల, మే 14,( ప్రజాజ్యోతి ):**

దామరచర్ల మత్స్య కార్మిక సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా నూకల అంజయ్య ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం దామరచర్ల లో జరిగిన సమావేశంలో మత్స్యశాఖ అధికారి, ఎన్నికల నిర్వహణ అధికారి టి.విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నిక





ప్రక్రియలో నాలుగవసారి అధ్యక్షుడిగా నూకల అంజయ్య, ఉపాధ్యక్షుడిగా బుడిగ లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శిగా తోకల బాల సైదులు, సభ్యులుగా వాడపల్లి శ్రీరాములు, నూకల రాము, తోకల బాల సైదయ్య, మోరం ఆదెమ్మ, తోకల వెంకటమ్మలు ఎన్నికయ్యారు. వారి ఎన్నికలను ధ్రువీకరిస్తూ నియామక పత్రం అందజేశారు. దామరచర్ల మత్స్య కార్మిక సహకార సంఘం ఎన్నికలు ఈసారి గతంలో ఎన్నడూ లేని విధంగా రాజకీయ రంగు పులుముకున్నాయి. గత మూడు పర్యాయాలుగా అధ్యక్షుడిగా ఉన్న నూకల అంజి బీఆర్ఎస్ పార్టీలో ఉండగా, ఈసారి ఎన్నికల్లో ఆ హవా ని బ్రేక్ చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పోటీగా మరికొందరిని బరిలోకి దింపారు. దీంతో మొట్టమొదటిసారిగా దామరచర్ల మత్స్య సహకార సంఘం కు ఎన్నిక తప్పనిసరి అయింది. 162 మంది సభ్యులు ఉన్న సంఘంలో 9 మంది డైరెక్టర్లగా నియమించేందుకు సన్నద్ధమైన తరుణంలో బొత్తలపాలెం గ్రామానికి చెందిన ఇరువురు మహిళలు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, మిగిలిన 7 గురు డైరెక్టర్లకు ప్రత్యక్ష ఎన్నిక నిర్వహించగా 12 మంది పోటీపడ్డారు. దీనిలో నూకల అంజి ప్యానెల్ ఎక్కువ సీట్లు సాధించటంతో బుధవారం జరిగిన అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియ ముగిసింది.

మత్స్య కార్మిక హక్కుల కోసం పోరాడుతా :- నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన దామరచర్ల మండల కేంద్రానికి చెందిన నూకల అంజయ్య ముదిరాజ్ మాట్లాడుతూ మత్స్య కార్మికుల హక్కుల కోసం పోరాడుతానని తెలిపారు. గత 15 ఏళ్లుగా మూడు పర్యాయాలు అధ్యక్షుడిగా పనిచేసి కార్మికులకు ప్రభుత్వం నుండి వచ్చిన అనేక సంక్షేమపథకాలను అందజేయడం జరిగిందన్నారు. ప్రమాదవశాత్తూ మృతి చెందిన మత్స్య కార్మికుల కుటుంబాలకు భీమా డబ్బులను సకాలంలో అందించి కుటుంబాలకు అండగా నిలిచానని తెలిపారు.తన పై నమ్మకంతో నాలుగోసారి ఏకగ్రీవంగా తనని ఎన్నుకున్న మత్స్య కార్మిక కుటుంబాలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. వారి సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు.

# తుంగతుర్తి మండలం లో ఇద్దరు వ్యక్తుల మృతి





**తుంగతుర్తి, మే 14, (ప్రజా జ్యోతి):**

తుంగతుర్తి మండల పరిధిలో గురువారం ఇద్దరు వ్యక్తులు మరణించినట్లు స్థానిక ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు.సూర్య తండా ఆవాస గ్రామం గుట్ట కింది తండా కు చెందిన గుగులోతు బిక్షం ఎస్సారెస్పీ పిల్ల కాలువలో చనిపోయి ఉన్నాడని తెలిపారు.మరొక వ్యక్తి జనగామ జిల్లా కొడకండ్ల మండలం నీలిబండ తండా గ్రామపంచాయతీ ఆవాస గ్రామమైన వస్త్రం తండాకు చెందిన భూక్య పంతులు తన కుటుంబంతో మండల పరిధిలోని మానాపురం గ్రామంలో వివాహ కార్యక్రమానికి వెళ్లి అక్కడ భార్యతో గొడవపడి మద్యం మత్తులో తిరిగి వస్తూ బాపన్ భాయ్ తండా దగ్గర చెట్టుకు ఉరివేసుకొని చనిపోయాడు అని తెలిపారు.మృతుల కుమారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అమృత్ వాటర్ ట్యాంకులను పరిశీలించిన ఎస్ ఈ



**హాలియా,మే14(ప్రజా జ్యోతి)**

హాలియా మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి అవసరాల కోసం సాగర్ రోడ్ లో అమృత్ స్కీం 2.0 పథకం క్రింద నిర్మిస్తున్న నాలుగు నీటి ట్యాంకులను పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ వెంకటేశ్వర్లు గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన పనుల నాణ్యతను తనిఖీ చేసి నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రజల తాగునీటి అవసరాల దృష్ట్యా పనుల్లో జాప్యం చేయవద్దని మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి కోరారు. పనులు పూర్తయిన వెంటనే పైప్ లైన్ ద్వారా అన్ని వార్డులకు నీటి సరఫరా అందిస్తామని తెలిపారు. దీంతో పట్టణ ప్రజల తాగునీటి కష్టాలు తీరుతాయని ధీమా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే.రవీందర్ రెడ్డి,పబ్లిక్ హెల్త్ డిఈ, ఏఈ లు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి బడిబాట

చింతలపాలెం, మే 14 (ప్రజా జ్యోతి) : మండలంలోని గుడిమల్కాపురం గ్రామపంచాయతీ పరిధిలోని ఎంపీయూపీఎస్ పాఠశాలలో ఉపసర్పంచ్ మేడిశెట్టి నరసింహారావు అధ్యక్షతన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ పోల్నేడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెరగాలని, గత విద్యా సంవత్సరంతో పోలిస్తే కనీసం 10 శాతం తగ్గకుండా విద్యార్థులు చేరేలా కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సదుపాయాలను తల్లిదండ్రులు వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ప్రతిభావంతులుగా పనిచేస్తున్నారని అన్నారు. ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చేరే విద్యార్థుల సంఖ్య పెరగడానికి ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొల్ల రాంబాబు, చింతారెడ్డి చిలకారెడ్డి, గల్లా శ్రీనివాసరావు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# 12 ఏళ్ల తర్వాత రైతుల సమస్యలు గుర్తొచ్చాయా..?

**మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిపై అందేల లింగం యాదవ్ తీవ్ర విమర్శలు**

**భూదాన్ పోచంపల్లి, మే 14 (ప్రజాజ్యోతి)**

మండలం కేంద్రంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జూలూరు పిఏసిఎస్ చైర్మన్ అందేల లింగం యాదవ్ మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పై తీవ్ర విమర్శలు చేశారు. 12 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎమ్మెల్యేగా, ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పటికీ ఒక్కరోజైనా వడ్ల కొనుగోలు కేంద్రాలకు వెళ్లి రైతుల సమస్యలు తెలుసుకోలేదని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం తప్ప రైతుల ఇబ్బందులపై సమీక్షలు నిర్వహించలేదన్నారు.



ఇప్పుడు రైతుల సమస్యలపై మాట్లాడుతున్న పైళ్ల శేఖర్ రెడ్డికి 12 ఏళ్ల తర్వాత జ్ఞానోదయం అయిందా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కొనుగోలు కేంద్రాలపై సమీక్ష నిర్వహించినట్లు ఆధారాలు చూపిస్తే అంబేద్కర్ విగ్రహం వద్ద క్షమాపణ చెబుతానని సవాల్ విసిరారు.

# సిగరెట్లు లేవన్నందుకు... కిరాణా షాపు పై మూక దాడి . ఒకరికి గాయాలు

**మిర్యాలగూడ, మే 14,( ప్రజాజ్యోతి ):**

అర్ధరాత్రి మూసి ఉన్న కిరాణా షాపు వద్దకు వెళ్లి సిగరెట్లు కావాలంటూ ఘర్షణకు దిగి అనంతరం స్నేహితులను పిలిపించి షాపు యజమాని కుటుంబ సభ్యులపై దాడి చేసిన సంఘటన మిర్యాలగూడ మండలం ఊట్లపల్లిలో మంగళవారం అర్ధరాత్రి జరిగింది. రూరల్ ఎస్సై ఎం లక్ష్మయ్య తెలిపిన వివరాలు ప్రకారం. ఊట్లపల్లి గ్రామంలో కోటగిరి వెంకన్న కిరాణా షాపు నిర్వహిస్తుంటాడు. తక్కెళ్ళపహాడ్ గ్రామానికి చెందిన గుండు పవన్, గుండు మణికంఠ లు అర్ధరాత్రి సమయంలో వెంకన్న షాపు వద్దకు వెళ్లి సిగరెట్లు కావాలని అడిగారు, షాపు మూసివేసినట్లు బాధితుడు తెలిపినప్పటికీ, వినిపించుకోని వారు వెంకన్న తో వాగ్వి వాదానికి దిగారు. ఈ క్రమంలో నిందితులు మరికొందరిని వెంట తీసుకుని వచ్చి వెంకన్న పై ఘర్షణకు దిగారు. బాధిత కుటుంబ సభ్యులపై దాడి చేయడంతో ఈ దాడిలో బాధితుని కుమారుడికి గాయాలు కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. కోటగిరి వెంకన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లక్ష్మయ్య తెలిపారు.

# సహాయం చేసి మానవత్వం చాటుకున్న పూర్వ విద్యార్థులు

## తోటి క్లాస్మేట్ కూతురి వివాహానికి అండగా 2001/02 విద్యార్థులు




**మునుగోడు, మే, 14, (ప్రజా జ్యోతి)**

మునుగోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001 - 02 సంవత్సరంలో 10 వ తరగతి పూర్తి చేసుకున్న ఎండి సహేద భర్తను కోల్పోయి తమ ఆరోగ్య పరిస్థితి బాగా లేనందున ఇబ్బందులు ఎదుర్కొంటూ తమకూతురు వివాహం చేస్తున్నందుకు తమ తోటి చదువుకున్న విద్యార్థులు సమస్యను తెలుసుకొని విద్యార్థులు మేమున్నామంటూ ముందుకొచ్చి తమకు వీలు అయినంత మేర డబ్బులు జమ చేసి శ్రీ రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ లో జరిగిన సహేద కూతురి వివాహంలో కుటుంబసభ్యుల సమక్షంలో 42,603 రూపాయలు అందజేసి మానవత్వం చాటుకున్నారు.ఈ సందర్భంగా పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు..ఆపదలో మేము ఉన్నాం అంటూ ఆదుకున్న నా తోటి విద్యార్థులకు సహేద, కృతజ్ఞతలు తెలిపారు..ఆపదలో పేదింటి ఆడపిల్ల వివాహానికి తమ వంతుగా సహాయం అందించడం అభినందనీయం అని, అండగా నిలిచిన 2001 / 02 విద్యార్థులను పలువురు ప్రశంసించారు..ఈ కార్యక్రమములో పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్, బొల్లు సైదులు, జిట్ట గొని వెంకటేశం,ఈద ప్రవీణ్, శ్రవణ్,గాలి సైదులు,జానీబేగం,శంకరమ్మ, శ్యామల,శాంతి పాఠశాల పూర్వ విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.

# కామ్రేడ్ ఇక్కిరి ధర్మన్న 21 వ వర్ధంతి,ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా మహాసభను జయప్రదం చేయాలి.. ఇక్కిరి సహదేవ్,కల్లెపు అడివయ్య

ప్రజా కంఠకులు,మాఫీయా ముఠా చే హత్య చేయబడిన కామ్రేడ్ ఇక్కిరి ధర్మన్న అమరత్వానికి 21 సంవత్సరాలు నిండుతున్నప్పకి ఆయన ఆశయం,ఎత్తిన ఎర్రజెండా,పోరాట మార్గం నేటికీ సజీవంగా, చెక్కుచెదరకుండా ఉన్నదని,భవిష్యత్ తరాలకు వారి విప్లవ అశయాలు ఆదర్శంగా నిలుస్తున్నాయని,విముక్తికి మార్గాన్ని అందిస్తాయని అందుకే అమరుల ఆశయం ఎంతో ఉన్నతమైనదని అంతటి గొప్ప నాయకుని 21 వ వర్ధంతి మే 18 న ఉదయం 10 గంటలకు ఆలేరు మండలం




టంగుటూరు గ్రామంలో నిర్వహిస్తున్నామని,కామ్రేడ్ ఇక్కిరి ధర్మన్న అమరత్వం స్ఫూర్తితో అఖిల భారత రైతు.కూలీ సంఘం(ఏ ఐ కే ఎం ఎస్)మే 18 న టంగుటూరు లోనే అమరవీరులు కామ్రేడ్ కట్టా నర్సింహారెడ్డి,కామ్రేడ్ ఇక్కిరి ధర్మన్న స్మారక ప్రాంగణం లో నిర్వహిస్తున్నామని విజయవంతం చేయాలని కోరారు.

గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు లో కామ్రేడ్ ఇక్కిరి ధర్మన్న వర్ధంతి, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సహదేవ్, అడివయ్య మాట్లాడుతూ, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా మహాసభలో గతంలో నిర్వహించిన కార్యక్రమాలను సమీక్షించుకుని భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకోవడం జరుగుతుందని అన్నారు.

రైతు.కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్,గ్రామ కార్యదర్శి మారుజోడు సిద్దేశ్వర్,అరుణోదయ జిల్లా కార్యదర్శి ఎలగందుల సిద్దులు, జాలపు సుధాకర్ రెడ్డి, గజరాజ జహంగీర్, బండి ఎర్రప్ప, పరిమెల సత్యనారాయణ, దూడల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీలో చెరువు పూడికతీత పనుల పరిశీలన.. ఎంపీడీవో సునీత



**నూతనకల్ ...మే14 (ప్రజా జ్యోతి):**

ఉపాధి హామీ పనులలో భాగంగా మండల కేంద్రంలోని శంభుని చెరువులో జరుగుతున్న పూడికతీత పనులను మండల అభివృద్ధి అధికారి సునీత గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో కాసేపు మాట్లాడి జరుగుతున్న పనికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని నిర్దేశించిన కొలతల ప్రకారం పూడికతీత పనులు చేయాలని అలాంటప్పుడే సరియైన కూలి లభిస్తుందని పేర్కొన్నారు.ఎండలు విపరీతంగా ఉన్న దృష్ట్యా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ పనిని చేయాలని ఉపాధి హామీ కూలీలకు సూచించారు.మస్టర్ లో ఉన్న పేర్లను పరిశీలించి చూశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్,పంచాయతీ కార్యదర్శి శర్మ,ఫీల్డ్ అసిస్టెంట్ గుండాల లింగయ్య,పంచాయితీ కారోబార్ శంభయ్య,ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలి

**- మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు**

**భూదాన్ పోచంపల్లి, మే 14 (ప్రజాజ్యోతి)**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా భూదాన్ పోచంపల్లిలోని పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గురువారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు విచ్చేసి కరపత్రం విడుదల చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిసిడిఓ, ప్రధానోపాధ్యాయులు వై కృష్ణయ్య, ఉపాధ్యాయులు అలివేలు, రమాదేవి, సోమిరెడ్డి, స్వర్ణలత, రజిత, కృష్ణ మల్లారెడ్డి, జోసెఫ్, మనోహర్, కొండమడుగు కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# తండ్రి లేని నిరుపేద ముస్లిం యువతి

## వివాహానికి అండగా నిలిచిన శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**మునుగోడు, మే, 14,( ప్రజా జ్యోతి )**

మునుగోడు పట్టణానికి చెందిన షాహిదా భర్తను కోల్పోయి అనారోగ్యంతో తన కూతురి వివాహం చేయడానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతుండగా శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కలిసిన వెంటనే తన కుమార్తె వివాహానికి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా 1 లక్ష రూపాయలు ఆర్థిక సహాయం గా చెక్కును ఇవ్వడం జరిగింది ఇట్టి చెక్కును మునుగోడు కాంగ్రెస్ పట్టణ నాయకులు పెళ్లి కూతురుకు అందించడం జరిగింది



# మత్తులో ఘర్షణ... స్నేహితుడి పై హత్యయత్నం.. తీవ్ర గాయాలు

**మిర్యాలగూడ, మే 14,( ప్రజాజ్యోతి ):**

మద్యం మత్తులో స్నేహితుల మధ్య చెలరేగిన ఘర్షణ... దాడి చేసుకునే వరకు వెళ్లడంతో తీవ్రగాయాలతో ఒకరు ప్రాణాపాయ స్థితిలో ఉన్న సంఘటన మిర్యాలగూడ పట్టణంలోని శాంతినగర్ లో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది, పోలీసులు బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు శాంతి నగర కు చెందిన గుణగంటి పవన్, రవీందర్ నాయక్ స్నేహితులు. కొద్దిరోజుల క్రితం పోలీసుల వాహన తనిఖీలో భాగంగా వీరి సెల్ ఫోన్ లు లాక్కున్నారు. విచారణ అనంతరం ఆ



ఫోన్లో తీసుకువచ్చే క్రమంలో పవన్ తన ఫోను తీసుకున్నాడు. ఈ విషయంలో స్టేషన్ లోకి వెళ్లేందుకు భయపడిన రవీందర్ తన సెల్ ఫోన్ కూడా తీసుకురావాలని పవన్ ను కోరినట్లు తెలిపారు. ఇదే విషయంపై ఇరువురు మాట మాట పెరిగి ఘర్షణకు దిగారు. ఈ క్రమంలో రవీందర్ నాయక్, అతని తల్లిదండ్రులు సోదరుడు కలిసి పవన్ పై దాడి చేసి పదునైన వస్తువుతో పొడిచి గాయపరిచారు. తీవ్ర గాయాల పాలైన అతన్ని మెరుగైన చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పవన్ తండ్రి జానయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టినట్లు టూ టౌన్ సిఐ జే. సోమ నరసయ్య తెలిపారు.

# రాజకీయ రగడలు ఆపండి... రైతు కన్నీళ్లు తుడవండి..!

**భూదాన్ పోచంపల్లి, మే 14 (ప్రజాజ్యోతి):**



మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రస్తుతం రైతుల ఆవేదనకు నిలయాలుగా మారాయి. జోరు ఎండలోనూ పంట కుప్పల వద్ద రైతులు కాపలా కాస్తూ రోజుల తరబడి ఎదురు చూస్తున్నారు. ఒక వైపు అప్పుల భారం, మరోవైపు ఇంట్లో కుటుంబ బాధ్యతలు... వీటన్నింటి మధ్య పండించిన ధాన్యం త్వరగా అమ్ముడై డబ్బులు చేతికి వస్తాయనే ఆశతో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులకు నిరాశే ఎదురవుతోంది. కొన్ని కేంద్రాల్లో హమాలీల కొరత, మరికొన్ని చోట్ల తూకం ఆలస్యం, ఇంకొన్ని చోట్ల సరైన సౌకర్యాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడితే ధాన్యం తడిసి నష్టపోతుందేమోనన్న భయం రైతులను వెంటాడుతోంది. పగలు రాత్రి తేడా లేకుండా ధాన్యం కుప్పల వద్దే ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. చిన్న పిల్లలను, కుటుంబ సభ్యులను వదిలి కేంద్రాల వద్దే గడుపుతున్న రైతుల కళ్లల్లో ఆవేదన స్పష్టంగా కనిపిస్తోంది. ఇలాంటి క్లిష్ట సమయంలో రాజకీయ పార్టీలు రైతుల పక్షాన నిలబడి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉంది. కానీ రైతుల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాల్సిన నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు, ఆరోపణలు చేసుకోవడం రైతులను మరింత బాధిస్తోంది. రైతుకు ఏ పార్టీ ముఖ్యమో కాదు... తన ధాన్యం ఎప్పుడు కొనుగోలు చేస్తారు, తన కష్టానికి గిట్టుబాటు ఎప్పుడు వస్తుందనేదే ముఖ్యం. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడం, తక్షణ చెల్లింపులు అందించడం, హమాలీల సమస్యను పరిష్కరించడం, కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, నీడ, విద్యుత్ వంటి మౌలిక వసతులు కల్పించడం కోసం అన్ని రాజకీయ పార్టీలు కలిసికట్టుగా పోరాడాలని రైతులు కోరుతున్నారు. రాజకీయ విమర్శలతో కాదు... రైతు కన్నీళ్లు తుడిచే చర్యలతోనే ప్రజల మనసులు గెలుచుకోవచ్చని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# అత్యధిక ఎఫ్ఆర్ఎస్ తో మండల టాపర్ గా బొల్లు కీర్తన గుర్తింపు....

**అభినందించిన డీఈవో ప్రశంసించిన ఎంఈఓ లు....**



రాజాపేట మే 14( ప్రజా జ్యోతి ) రాజపేట మండలం సింగారం ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థిని బొల్లు కీర్తన 189 రోజులకు గాను 124 రోజులు అత్యధిక ఎఫ్ ఆర్ ఎస్ తో మండల టాపర్గా నిలిచింది. అదేవిధంగా రాజపేట హరిజనవాడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రామలింగా చారి 127 రోజుల కుగాను 119 రోజుల ఎఫ్ ఆర్ ఎస్ తో మొదటి స్థానంలో నిలిచారు. డీఈవో కందుల సత్యనారాయణ ఎంఈఓ చందా రమేష్ ప్రశంసించి అభినందించారు.

# మూడు శాఖల అధికారుల అనుమతితోనే మట్టి తరలింపు...

**నమిల గ్రామపంచాయతీ పాలకవర్గ తీర్మానం......**

**వెంకటాపురం చెరువు మట్టి తరలింపు పై ఏకాభిప్రాయానికి రాని గ్రామపంచాయతీ....**

**అక్రమంగా తరలిస్తే ఊరుకోమంటున్న రెండు గ్రామాల రైతులు ప్రజలు....**

**రాజాపేట మే 14 (ప్రజా జ్యోతి )**

రాజాపేట మండలంలోని రెండు గ్రామాలలో చెరువుల నుండి మట్టి తరలింపు రగడగా మారింది. గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న ఎపిసోడ్ కు శుభం కార్డు పడలేదు. నమిల గ్రామ పరిధిలోని ఊర చెరువు నుండి మట్టి తరలించేందుకు రైతులు ప్రజలు ఏకాభిప్రాయానికి రాలేదు. దీంతో పంచాయతీ కార్యదర్శి సమక్షంలో జరిగిన నమిల గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశం తీర్మానం ప్రకారం చెరువులోని మట్టి తొలగింపు అంశం జిల్లా అధికారులపై నెట్టివేసింది. చెరువులోని మట్టి తొలగించేందుకు సంబంధిత మూడు శాఖలు అయిన రెవెన్యూ, మైన్స్, ఐబి శాఖల అనుమతి అనంతరం నిర్ణయం తీసుకోనున్నట్లు తీర్మానంలో పేర్కొన్నారు. కాగా దూది వెంకటాపురం గ్రామ పరిధిలోని చెరువు నుండి మట్టిని తొలగించేందుకు గ్రామ పెద్దలు చేస్తున్న ప్రయత్నాలు కొలిక్కి రాలేదు. ఉపాధి కూలీలతో పని చేయిస్తూ తొలగించిన మట్టిని ట్రాక్టర్ల ద్వారా రైతుల పంట పొలాలకు వారం రోజులుగా తరలిస్తున్నారు. అదే సమయంలో రెండు రోజుల నుండి ఇతర ప్రాంతాలకు మట్టి తరలించేందుకు గ్రామ పాలకవర్గ ఏకగ్రీవ తీర్మానం కోసం పంచాయతీ కార్యదర్శి చేస్తున్న ప్రయత్నాలు విఫలం అవుతున్నాయి. పంచాయతీ కార్యదర్శి తెలిపిన వివరాల ప్రకారం కొందరు వార్డు సభ్యులు అందుబాటులో లేకపోవడంతో ఏకగ్రీవ తీర్మానం కాలేదని గ్రామ పంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవం తర్వాతే తర్వాత నిర్ణయాలు ఉంటాయని తెలిపారు. కాగా కొందరు గ్రామస్తులు రైతులు గత సోమవారం గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేస్తూ అక్రమంగా మట్టి తరలించవద్దని జిల్లా కలెక్టర్ ను కోరారు. వేరే మండలానికి చెందిన ఓ మట్టి వ్యాపారి రెండు చెరువుల నుండి మట్టి తరలించేందుకు సిద్ధమవుతూ జిల్లా అధికారులను తాను మేనేజ్ చేసుకుని అనుమతులు తెచ్చుకుంటానని చెబుతూ ఎలాంటి అనుమతులు లేకుండానే మట్టిని తొలగించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది.

# జాగృతి డిగ్రీ డపీజీ కళాశాల లో మెగా జాబ్ మేళా

**భువనగిరి,మే 14**

(ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణం లోని జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల లో నేడు మ్యాజిక్ బస్ ఇండియా ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల, ప్రిన్సిపాల్ సింగణబోయిన మల్లేశం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అన్నపూర్ణ,ముత్తుట్ ఫైనాన్స్ మెడ్ ప్లస్,బెల్ స్టార్,శ్రీరామ్ ఫైనాన్స్,మెడ్ ప్లస్,సిఫ్స్ మరియు అనేక ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయని అన్నారు. అదే విధంగా ట్రైనింగ్ తో పాటు ప్లేస్ మెంట్స్ కూడ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కావున డిగ్రీ,మరియు ఇంజనీరింగ్ పూర్తి చేసిన నిరుద్యోగులు ఈ సదవకా శాన్ని వదులు కోకుండా జాబ్ మేళా లో పాల్గొని ఉద్యోగాలు పొందగలరని కోరారు.

# కేటీఆర్‌తో ఆస్ట్రేలియా హైకమిషనర్ కీలక భేటీ.. పెట్టుబడులపై చర్చ

**హైదరాబాద్,**

మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావుని భారతదేశంలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ కలిశారు. నందినగర్ నివాసంలో జరిగిన ఉన్నత స్థాయి భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల ఆస్ట్రేలియా కాన్సల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీతో సమావేశం అయ్యారు. పరస్పర ప్రయోజనాలు, వ్యూహాత్మక అంశాలపై విస్తృతంగా చర్చించారు. తెలుగు రాష్ట్రాల్లో ఆస్ట్రేలియా పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, సాంకేతిక రంగంలో పరస్పర సహకారం, విద్యారంగంలో నూతన భాగస్వామ్యాల గురించి ప్రస్తావించారు.పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న కేటీఆర్‌తో ఈ అంశంలో అనేక అంశాలపై చర్చించారు. ఐటీ, గ్రీన్ ఎనర్జీ, ఫార్మా, ఇన్నోవేషన్ రంగాల్లో హైదరాబాద్ కేంద్రంగా జరుగుతున్న అభివృద్ధిపై మాట్లాడారు. తెలంగాణ, ఆస్ట్రేలియా మధ్య సహకారం భవిష్యత్తులో స్థానిక యువతకు మరిన్ని అంతర్జాతీయ అవకాశాలను కల్పిస్తుందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# రాజాపేట లో బీర్ల శంకర్ జన్మదిన వేడుకలు...

**నమిల ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం....**

రాజాపేట, మే 14 (ప్రజా జ్యోతి ) కాంగ్రెస్ సీనియర్ రాష్ట్ర నాయకులు సర్పంచుల ఫోరం మాజీ రాష్ట్ర కార్యదర్శి, బీర్ల శంకర్ జన్మదిన వేడుకలు రాజపేట మండల కేంద్రం లో నెమిల గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ధర్మ హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ చౌరస్తా వద్ద గురువారం నిర్వహించారు. టపాకులు కాల్చి, మిఠాయిలు పంచిపెట్టి కేక్ కటింగ్ చేసారు. అంతకుముందు మండల నాయకులు అందరు బీర్ల శంకర్ కు జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు . ఈ కార్యక్రమంలో నెమిల గ్రామ సర్పంచ్ లిపులి రాజు ముదిరాజ్‌లి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జెట్ట సిద్దులు,, గుడుకుంట్ల తిరుపతి రెడ్డి,పాల్వాయి భరత్ రెడ్డి,శిల బాలమల్లయ్యా,గవ్వల నర్సింహులు, జైతరం శ్రీనివాస్ రెడ్డి,పాల్వాయి ఉపేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు,సర్పంచ్ లు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళలు పాల్గొన్నారు



# వరి కొయ్యలను కాల్చొద్దు... భూసారం తగ్గుతుంది..!

## - ఇంచార్జ్ ఏ డి ఏ ఋష్యేంద్రమణి

**మిర్యాలగూడ, మే 14, ( ప్రజాజ్యోతి ):**

వరి కోతల అనంతరం కొయ్యలను పొలాల్లో కాల్చవద్దని, కాల్చడం వల్ల భూసారం దెబ్బతినడంతో పాటు పర్యావరణానికి, ప్రజారోగ్యానికి నష్టం వాటిల్లుతుందని మిర్యాలగూడ వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, ఎంఎఒ ఎం. ఋష్యేంద్రమణి అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణం నందిపాడులో వరి కోతలయిన పొలాలను పరిశీలించి వరి కొయ్యలకు మంట పెట్టడాన్ని గమనించి ఆమె మాట్లాడుతూ వరి కొయ్యలను కాల్చితే నేలలోని సేంద్రియ పదార్థాలు, పోషకాలు నశిస్తాయన్నారు. వేడికి నేలలో ఉండే వానపాములు, సూక్ష్మజీవులు చనిపోతాయన్నారు. వాయు కాలుష్యం పెరిగి కార్బన్ ఉద్గారాలతో వాతావరణ మార్పులకు దారితీస్తుందన్నారు. వెలువడే పొగ వల్ల శ్వాస సమస్యలు, దగ్గు, కంటి మంట, ఊపిరితిత్తుల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. అంతేకాకుండా పొలంలో గాలి ప్రసరణ, నీటి



చొరబాటు తగ్గి తదుపరి పంట దిగుబడి పడిపోతుంది, భూమి గట్టిపడి నీరు నిల్వ సామర్థ్యం తగ్గి, చౌడుగా మారుతుందన్నారు. కోతల తర్వాత వరి కొయ్యలను కాల్చకుండా పొలంలోనే ఉంచాలని సూచించారు. స్ట్రా చాంఫర్ లేదా షెడ్డర్ యంత్రంతో అవశేషాలను చిన్న ముక్కలుగా చేయాలన్నారు. పొలంలో నీరు పెట్టి ట్రాక్టర్ రోటవేటర్తో 25 రోజులలో రెండుసార్లు దమ్ము చేస్తే వరిగడ్డి కుళ్లి పంటకు సేంద్రియ కర్బనం అందుతుంది, తర్వాత వరి నాట్లు వేసుకోవాలని రైతులకు వివరించారు. కార్యక్రమములో వ్యవసాయ విస్తరణ అధికారులు అఫ్రిన్, షఫి, గోపి, జ్యోతి, రైతులు -రవి, సైదులు, మోహన్, శ్రీనివాస్ ఉన్నారు.

# ఢిల్లీ కారు బాంబు పేలుడు కేసు.. తొలి ఛార్జ్‌షీట్ దాఖలు చేసిన ఎన్ఐఏ

**ఢిల్లీ:**

ఎర్రకోట సమీపంలో కారు బాంబు పేలుడు ఘటన దేశాన్ని కుదిపేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) తొలి ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేసింది. న్యూఢిల్లీలోని ఎన్ఐఏ ప్రత్యేక కోర్టులో 7,500 పేజీల ఛార్జ్‌షీట్‌ను సమర్పించింది. 2025 నవంబర్ 10వ తేదీ సాయంత్రం డాక్టర్ ఉమర్ ఉన్ నబీ కారు నడుపుకుంటూ వచ్చి ఆత్మాహుతి దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనలో 11 మంది మృతిచెందగా.. పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ పేలుడు ఘటనపై కేసు నమోదు చేసిన ఎన్ఐఏ సుదీర్ఘ దర్యాప్తు చేపట్టింది.జమ్మూకాశ్మీర్, హర్యానా, ఉత్తర్ ప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ సహా ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతాల్లో కేసును విస్తృతంగా విచారించింది. 588 మంది వాంగ్మూలాలతో పాటు వివిధ రకాల సాక్ష్యాలను సేకరించింది. ఛార్జ్‌షీట్‌లో ఎన్ఐఏ పలు కీలక అంశాలను వెల్లడించింది. కారు పేలుడులో మృతిచెందిన డాక్టర్ ఉమర్ ఉన్ నబీ సహా 10 మందికి అన్సార్ ఘజ్వత్-ఉల్-హింద్ (ూ+బఎ) సంస్థతో సంబంధం ఉందని తెలిపింది. డాక్టర్ నబీతో పాటు ఆమిర్ రషీద్ మీర్, జసీర్ బిలాల్ వానీ, డాక్టర్ ముజమిల్ షకీల్, డాక్టర్ అదీల్ అహ్మద్ రథర్, డాక్టర్ షాహీన్ సయీద్, ముఫ్తీ ఇర్ఫాన్ అహ్మద్ వాగే, సోయాబ్, డాక్టర్ బిలాల్ నసీర్ మల్లా, యాసిర్ అహ్మద్ దార్‌లు అన్సార్ ఘజ్వత్-ఉల్-హింద్‌తో సంబంధం కలిగి ఉన్నట్లు పేర్కొంది.ఈ సంస్థ అల్-ఖైదా ఇన్ ది ఇండియన్ సబ్‌కాంటినెంట్ అనుబంధ సంస్థగా ఎన్ఐఏ వెల్లడించింది. అయితే ఏక్యూఐఎస్, దాని అనుబంధ సంస్థలను 2018 జూన్‌లో భారత కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఉగ్రవాద సంస్థలుగా ప్రకటించినట్లు తెలిపింది. వీరంతా భారత ప్రభుత్వాన్ని కూలదోసి షరియా పాలనను అమలు చేయడానికి కుట్రలు పన్నారని పేర్కొంది. ఇందుకోసం మారణాయుధాలను కూడా సమకూర్చుకున్నట్లు తెలిపింది.నిందితులపై యూఏపీఏ చట్టం-1967, భారతీయ న్యాయ సంహిత-2023, ఎక్స్‌ప్లోసివ్ సబ్‌స్టాన్సెస్ యాక్ట్-1908, ఆర్మ్స్ యాక్ట్-1959, పబ్లిక్ ప్రాపర్టీ డ్యామేజ్ నివారణ చట్టం-1984 సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. ఈ కేసులో ఇప్పటివరకు మొత్తం 11 మందిని అరెస్టు చేసినట్లు, దర్యాప్తులో భాగంగా మరికొందరి పాత్ర కూడా వెలుగులోకి వచ్చినట్లు వెల్లడించింది. పరారీలో ఉన్న నిందితులను పట్టుకునేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని ఎన్ఐఏ తన ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది.

# ప్రధాని సందేశం.. కాన్వాయ్ తగ్గించుకోవాలని తెలంగాణ గవర్నర్ నిర్ణయం

**హైదరాబాద్,**

పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో ఇంధన పొదుపు చర్యలు పాటించాలన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపును తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ఆచరిస్తున్నారు. తన కాన్వాయ్‌ను తగ్గించుకోవాలని గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. దేశ ప్రధాని సందేశానికి తాము మద్దతు ఇస్తున్నామని గవర్నర్ వెల్లడించారు. వాహనాలను తగ్గించే ప్రధాని కార్యక్రమాన్ని తాము అమలు చేస్తున్నట్లు చెప్పారు. లోక్ భవన్‌లో ఇప్పటికే సగం వాహనాలను తగ్గించామని అన్నారు. వాహనాలను తగ్గించడం వల్ల ఖర్చులు తగ్గుతాయని తెలిపారు.తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, అధికారులు.. ప్రధాని సందేశాన్ని అమలు చేయాలని గవర్నర్ కోరారు.

# మూడో దశ 'సర్' అమలుకు ఈసీ గ్రీన్ సిగ్నల్..

## 16 రాష్ట్రాలు, 3 యూటీల్లో..

**ఇంటర్నెట్ డెస్క్:**

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఓటర్ల జాబితాల 'ప్రత్యేక సమగ్ర సవరణ(సర్)' ప్రక్రియను మిగిలిన రాష్ట్రాల్లో అమలు చేసేందుకు భారత ఎన్నికల సంఘం(ఈసీ) గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మూడో దశ కింద 16 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాలలో ఈ ప్రక్రియను నిర్వహించనున్నట్టు ఈసీ గురువారం ప్రకటించింది. ఇందులో హిమాచల్ ప్రదేశ్, జమ్ము కశ్మీర్, లద్దాఖ్‌లకు మినహాయింపునిస్తున్నట్టు ఈసీ పేర్కొంది. వాతావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ఆయా ప్రాంతాలకు త్వరలోనే షెడ్యూల్ ప్రకటిస్తామని స్పష్టం చేసింది.ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) పేరిట చేపట్టిన ప్రక్షాళన కార్యక్రమం.. 2025 జూన్-సెప్టెంబర్‌లో బిహార్‌లో తొలి దశ కింద నిర్వహించారు. రెండో దశ 2025 అక్టోబర్ 27న.. ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌తో పాటు మొత్తం 9 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రారంభించింది ఈసీ. ఈ ప్రక్రియ ఫలితంగా మొత్తం ఓటర్ల సంఖ్య సుమారు 10.2 శాతం మేర తగ్గింది. దీంతో ఓటర్ల సంఖ్య 50.99 కోట్ల నుంచి 45.81 కోట్లకు పడిపోయింది. జనగణన ప్రక్రియలో భాగంగా కొనసాగుతున్న ఇళ్ల జాబితా తయారీకి ఉపయోగించే ఉమ్మడి క్షేత్రస్థాయి యంత్రాంగాన్ని దృష్టిలో ఉంచుకుని మూడో దశ షెడ్యూల్‌ను ఖరారు చేసినట్లు ఈసీ తెలిపింది. ఈ దశలో 3.94 లక్షలకు పైగా బూత్ స్థాయి అధికారులు(బీఎల్ఓలు) ఇంటింటికీ వెళ్లి 36.73 కోట్ల మంది ఓటర్లను సర్వే చేస్తారని పేర్కొంది.'సర్' మూడో దశ షెడ్యూల్‌ను ప్రకటించిన అనంతరం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ మాట్లాడుతూ.. 'ఓటర్లందరూ ప్రత్యేక సమగ్ర సవరణలో ఉత్సాహంగా పాల్గొనాలి. అర్హులైన ఓటర్లు మాత్రమే ఉండేలా.. అనర్హుల పేర్లేవీ చేరకుండా చూసుకోవాలనే లక్ష్యంతో ఈ ప్రక్రియను నిర్వహిస్తున్నాం' అని అన్నారు.

# కేరళం సీఎంగా వి.డి.సతీశన్

**న్యూఢిల్లీ,**

కేరళం ముఖ్యమంత్రిగా వి.డి. సతీశన్‌ను కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఎంపిక చేసింది. ఈ మేరకు గురువారం న్యూఢిల్లీలో కేరళం సీఎంగా సతీశన్ పేరును ఏఐసీసీ ప్రకటించింది. కేరళం ముఖ్యమంత్రి పదవి రేసులో రమేశ్ చెన్నితాల, కేసీ వేణుగోపాల్ కూడా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌కు అధిష్ఠానం ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయి. అయితే కేరళంలోని పార్టీ కేడర్ అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుని వి.డి.సతీశన్‌ను పార్టీ అధిష్ఠానం ఎంపిక చేసినట్లు తెలుస్తోంది.

**చివరగా సతీశన్ ఎంపిక..**

ఏప్రిల్‌లో నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతం అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయి. ఆ జాబితాలో కేరళం అసెంబ్లీ కూడా ఉంది. ఈ ఎన్నికల్లో కేరళం ఓటరు స్పష్టమైన తీర్పు ఇచ్చాడు. 140 అసెంబ్లీ స్థానాలు ఉన్న కాంగ్రెస్ సారథ్యంలోని యూనైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్)కు 102 స్థానాలు కట్టబెట్టాడు. దీంతో పదేళ్ల ఎల్‌డీఎఫ్ పాలనకు ఫుల్ స్టాప్ పడినట్లు అయింది. అయితే ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపికపై తీవ్ర పోటీ నెలకొంది. దాంతో పార్టీ అధిష్ఠానం కేరళలోని కాంగ్రెస్ నేతలతో వరుసగా సంప్రదింపులు జరిపి చివరకు వి.డి.సతీశన్‌ను ఎంపిక చేసింది.

**ఫలితాలు వెలువడిన 10 రోజులకు..**

ఎల్‌డీఎఫ్ ప్రభుత్వ హయాంలో వి.డి.సతీశన్ ప్రతిపక్ష నేతగా ఉన్నారు. క్లిష్ట సమయలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం కోసం ఆయన తీవ్రంగా శ్రమించారు.

# వరి, మొక్కజొన్న, జొన్న కొనుగోళ్లలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విఫలం: మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్,**

వరి, మొక్కజొన్న, జొన్న కొనుగోళ్లలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విఫలమైందని బీజేపీ శాసనసభపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి (జుశ్రీవీఱ మీఘ్రవంష్ట్రఖుతీ =వ౩౨౨) విమర్శించారు. పంటల కొనుగోళ్లు చేయకపోవడంతో ప్రతిరోజూ రైతులు ఆందోళనలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు కనీసం 40శాతం కూడా పంటల కొనుగోళ్లు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఈరోజు (గురువారం) నిర్మల్ జిల్లాలో రైతు ధర్నాలో మహేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు.

**రైతన్నలు తీవ్రంగా నష్టపోతున్నారు..**

పంట కొనుగోళ్లలో జాప్యంతో అన్నదాతలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. అకాల వర్షాలతో రైతన్నలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చెబుతున్న మాటలకు.. వాస్తవ పరిస్థితికి పొంతన లేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గన్నీసంచులను కూడా సరఫరా చేయలేని దీనావస్థలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని విమర్శించారు. తడిసిన ధాన్యాన్ని పూర్తి మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తేమ, తరుగు పేరిట రైతులను దగా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మహేశ్వర్ రెడ్డి కోరారు.

# బడా బాబుల పిల్లలే టార్గెట్‌గా డ్రగ్స్ విక్రయం.. ఇద్దరి అరెస్ట్

**హైదరాబాద్,**

నగరంలో మరోసారి భారీగా డ్రగ్స్ పట్టుబడింది. సూరారం-కొంపల్లి హైటెన్షన్ రోడ్‌లో డ్రగ్స్ తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ ఎస్టీఎఫ్‌బీ అధికారులు అరెస్ట్ చేశారు. ఇన్నోవా కారులో డ్రగ్స్ తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో కారు ఆపిన అధికారులు.. తనిఖీలు చేపట్టగా డ్రగ్స్ బయటపడింది. నిందితులు నుంచి మూడు గ్రాములు ఎండీఎంఏ, 36 గ్రాముల ఓజీ కుష్, 7 గ్రాముల చరస్ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన డ్రగ్స్ విలువ రూ.2.58 లక్షలు ఉంటుందని అంచనా.బడా బాబుల పిల్లలే టార్గెట్‌గా డ్రగ్స్ అమ్మకాలు జరిపి.. నిందితులు భారీగా సొమ్ము చేసుకుంటున్నట్లు ఎస్టీఎఫ్‌బీ అధికారులు తెలిపారు. డ్రగ్స్‌ను బెంగళూరు నుంచి కొనుగోలు చేసి హైదరాబాద్‌లో విక్రయిస్తున్నట్లు గుర్తించారు. డ్రగ్స్‌తో పాటు కారును సీజ్ చేశారు. డ్రగ్స్‌ను ఎవరి వద్ద నుంచి కొనుగోలు చేస్తున్నారు, ఎప్పటి నుంచి ఈ దందా నడిపిస్తున్నారనే దానిపై పోలీసులు విచారణ చేపట్టారు. నిందితుల వెనక పెద్ద ముఠా ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

# రబీ ధాన్యం సేకరణ వేగవంతం చేయాలి

## పది రోజులపాటు అన్ని రకాల లారీలు, వాహనాలను ధాన్యం సేకరణకు వినియోగించాలి

## ధాన్యం సేకరణలో ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ధాన్యాన్ని తరలించాలి

## రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి

**నల్గొండ మే 14(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

ధాన్యం సేకరణలో ట్రాన్స్పోర్ట్ లారీ కాంట్రాక్టర్లు ఇబ్బంది పెడితే సహించేది లేదని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి హెచ్చరించారు. లారీల సమస్యను అధిగమించేందుకు జిల్లా కలెక్టర్లు అన్ని రకాల వాహనాలను ధాన్యం సేకరణకు మళ్ళించాలన్నారు. హమాలీల సమస్యను అధిగమించేందుకు స్థానిక కూలీలను ఏర్పాటు చేయాలని చెప్పారు. గురువారం ఉమ్మడి నల్గొండ జిల్లా ధాన్యం సేకరణ సమీక్షకు హాజరైన ఆయన జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్, రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ల తో కలిసి ఉమ్మడి నల్గొండ జిల్లా శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులు అధికారులతో ధాన్యం సేకరణ పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రబీ ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని, పది రోజులపాటు అన్ని రకాల లారీలు, వాహనాలను ధాన్యం సేకరణకు వినియోగించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. హమాలి, లారీల సమస్యలను అధిగమించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకున్నదని, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు ధాన్యం సేకరణలో భాగస్వాములైన అధికారులందరూ రానున్న వారం, పది రోజులు పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరిస్తే ధాన్యం సేకరణ ఇబ్బందులు లేకుండా సాగుతుందని అన్నారు. రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ నాగార్జునసాగర్, మిర్యాలగూడ ప్రాంతంలో సన్నధాన్యం ఎక్కువగా వస్తున్నందున అక్కడ ఏలాంటి సమస్యలు లేవని, నల్గొండ, నకిరేకల్, దేవరకొండ, తుంగతుర్తి లోని కొన్ని ప్రాంతాల నుండి ధాన్యం ఎక్కువగా వస్తున్నందున సమస్యలు ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ అత్యవసర సేవలు అందించే శాఖలు తప్ప తక్కిన శాఖల అధికారులందరినీ కొనుగోలు కేంద్రాలు, మిల్లుల వద్ద నియమించి ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని, ఎక్కువ లారీలు అవసరమైన సెంటర్లను గుర్తించి అక్కడికి ఎక్కువ లారీలు పంపించి త్వరితగతిన ధాన్యాన్ని తీసుకువెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ ప్రణాళిక ప్రకారం లారీలను వినియోగించాల్సిన అవసరం ఉందని, అలాగే ధాన్యం లారీలను ట్యాగించేయాలని సూచించారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ మాట్లాడుతూ కొనుగోలు చేసిన ధాన్యం త్వరితగతిన లిఫ్ట్ చేసి మిల్లులకు పంపించేందుకు ట్రాన్స్పోర్ట్ లారీల సమస్య లేకుండా చూడాలన్నారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలని, మిల్లర్లు గ్రేడు తగ్గించి ధాన్యం కొనకుండా చూడాలని కోరారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి మాట్లాడుతూ ట్రాన్స్పోర్ట్ లారీల సమస్య లేకుండా, హమాలీల సమస్య లేకుండా చూడాలని, ఐకెపి కేంద్రాల లో పని చేసే హమాలీలనే మిల్లుల్లో కూడా ఉపయోగిస్తే బాగుంటుందని సూచించారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ధాన్యం సేకరణలో లారీల సమస్య, హమాలీల సమస్య లేకుండా ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు చెప్పారు. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం రబీలో ఎక్కువ ధాన్యం వచ్చినందున సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, యాదాద్రి భువనగిరి జిల్లాలో పండిన వరి ధాన్యాన్ని గత సంవత్సరం జనగామ జిల్లాకు పంపేందుకు అనుమతించడం జరిగిందని, ఈ సంవత్సరంకూడా అలాగే అనుమతి ఇవ్వాలని కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో మూసీ నది నీటి వల్ల గట్టితాలు ఎక్కువగా వస్తున్నదని దీనివల్ల మిల్లర్లు ధాన్యం కొనుగోలుకు విముఖత వ్యక్తం చేస్తున్నారని, అందువల్ల జిల్లాకు బాయిల్డ్ రైస్ కోటాను పెంచాలని కోరారు. గతంతో పోలిస్తే ఈ సంవత్సరం ఎకరాకు వచ్చే ధాన్యం దిగడులు పెరిగినందున ఆన్లైన్లో రైతులు 100 బ్యాగుల వరకు బుక్ చేసుకునే విధంగా వెసులుబాటు కల్పించాలన్నారు. దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం లో దాన్యం కోతలు ఆలస్యంగా వస్తాయని, అయితే ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా వచ్చిన ధాన్యాన్ని తమ నియోజకవర్గంలో ఉన్న అన్ని మిల్లుల లో ఉంచినందున పూర్తిస్థాయిలో ధాన్యంతో నిండి ఉన్నాయని, అందువల్ల తమ ప్రాంతంలో వచ్చే ధాన్యాన్ని ఉంచేందుకు మిల్లులలో స్థలం అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలును వేగంతం చేయాలన్నారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ట్రాన్స్పోర్ట్ సమస్యను పరిష్కరించాలని, ధాన్యం వేగవంతం చేసేందుకు వ్యవసాయ శాఖ అదికారులను వినియోగించుకుంటే బాగుంటుందని, దాన్యం సేకరణకు ఇతర లారీలను సైతం వినియోగించాలని సూచించారు. అంతకుముందు మంత్రులు నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని బాలాజీ రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసి ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ లు ధ రైస్ మిల్లు ఓనర్ తో, అలాగే హమాలీలతో ముఖాముఖి మాట్లాడారు. ఎక్కడినుండి వచ్చారని.....? అడగగా బీహార్ నుండి వచ్చామని చెప్పారు. జిల్లాలో ధాన్యం ఎక్కువగా వస్తున్నందున ఇంకా బాగా కష్టపడి పని చేసి సహకరించాలని హమాలీలతో కోరారు. ప్రతిరోజు తాము 10 నుండి 15 లారీలు ఆన్ రోడ్ చేస్తున్నామని బీహార్ నుండి వచ్చిన మిల్లర్లు మంత్రులకు వివరించగా, సాధ్యమైనంత ఎక్కువగా అన్లోడ్ చేసుకుని ప్రభుత్వానికి సహకరించాలని, హమాలీలకు సంబంధించి ఏమైనా సమస్య ఉంటే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లులన్నీ వారి మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు అన్లోడ్ చేసుకుంటే సమస్యలు రావని, అదేవిధంగా కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని వేగంగా పంపించేందుకు అవకాశం ఉంటుందని, ఈ విషయంపై రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు ఆలోచించి దాన్యం కొనుగోలను వేగవంతం చేయాల్సిందిగా కోరారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ,మూడు జిల్లాల ఎస్పీలు, పౌర సరఫరాలు, తదితర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

